క్లుప్తంగా

సీపీఎం సమావేశాన్ని జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నెరవేర్చాలని ప్రజలను చైతన్యం చేయడానికి కార్యకర్తలు కృషిచేయాలని కోరారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4న చలో ఢిల్లీ పోస్టర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4, 5 6, తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమం లో అంబేద్కర్ ఫొటో సాధన సమితి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, బట్టు రాంచంద్రయ్య, జాగిల్లపురం ఐలయ్య, బత్తిని సుమన్, ఇంజ పద్మ పాల్గొన్నారు

చెత్త డంపింగ్ యార్డును తరలించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

బీబీనగర్: మండల కేంద్రంలోని లిప్రసీ కాలనీ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల మధ్యన గల చెత్త డంపింగ్‌ను మరో చోటకు మార్చాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం చెత్త డంపింగ్‌ను పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ ఎయిమ్స్ నుంచి వ్యర్థాలను తీసుకువచ్చి ఇక్కడ డంప్ చేస్తున్నారన్నారు. దీంతో కాలనీ వాసులు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గాడి శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, సత్తీష్, కిరణ్, శ్రవణ్, లక్ష్మణ్, నితిన్, సీతమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్ : విద్యుత్ లైన్ షిఫ్టింగ్ వర్క్ జరుగుతున్న సందర్భంగా మంగళవారం భువనగిరి పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయాత్రం 5 గంటల వరకు హైదరాబాద్ చౌరస్తా, జలీల్‌పుర, హౌజింగ్ బోర్డు కాలనీల్లో నిలిపివేస్తున్నట్లు తెలిపారు.


నిర్వాసితులను ఆదుకోవాలని వినతి



ఆర్డీఓను సన్మానిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : బస్వాపురం రిజ్వాయర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులను ఆదుకోవాలని తుర్కపల్లి మండలం పరిధిలోని చోక్లనాయక్ తండా గిరిజనులు సోమవారం ఆర్డీఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్డీఓ కృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బాణోతు చత్రు నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ రాజేష్ నాయక్, చోక్లనాయక్ తండ తాజామాజీ సర్పంచ్ భూక్యా రామోజీ నాయక్, మోతిరం తండ తాజా మాజీ సర్పంచ్ బానోతు బిచ్చు నాయక్, బానోత్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

గుండాల : మండలంలో గుంతలమయమైన రోడ్లకు నిధులు కేటాయించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో ధ్వంసమైన సీసీ రోడ్డుపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో శాఖాపురం లింగయ్య, నత్తి కృష్ణ, ప్రమోద్, నత్తి చంద్రయ్య, పరశురాములు, నర్సయ్య, రాములు, యాదగిరి పాల్గొన్నారు.

తుది దశకు పీహెచ్‌సీ నిర్మాణం

- రూ.1.56కోట్లతో భవనం పనులు
- రోగులకు తొలగనున్న ఇబ్బందులు

బీబీనగర్: అరకొర వసతుల నడుమ కొనసాగిన బీబీనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇప్పుడు విశాలమైన నూతన భవనంలోకి మారనుంది. పాత పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరడం, లోతట్టు ప్రదేశంలో ఉండడంతో అటు రోగులు ఇటు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వస్తున్నారు.దీంతో పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో నూతన పీహెచ్‌సీ భవనాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పీహెచ్‌సీ మహిళా సమాఖ్య భవనంలో కొనసాగుతుంది. నూతన పీహెచ్‌సీ ఆధునిక వసతులతో, రోగుల సౌకర్యంతంగా ఉండేలా భవనం రూపుదిద్దుకుంటోంది.

రూ. 1.56 కోట్ల వ్యయంతో..

రాష్ట్ర వ్యాప్తంగా 200 పీహెచ్‌సీ నూతన భవనాల నిర్మాణానికి కేంద్ర ఆరోగ్య శాఖ ద్వారా 5వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాగా అందులో నియోజకవర్గంలోని బీబీనగర్, వలిగొండ పీహెచ్‌సీ



పూర్తి కావస్తున్న పీహెచ్‌సీ భవనం

నూతన భవనాల నిర్మాణాలకు గాను ఒక్కో భవనానికి 1.56కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయి. దీంతో ఇప్పటికే వలిగొండలోని భవనం పూర్తి కావడంతో ఇటీవల ప్రారంభించారు. బీబీనగర్ పీహెచ్‌సీ భవనం నిర్మాణ పనులు చివరి దశకు చేరడంతో ప్రస్తుతం పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయి. దీంతో త్వరలో భవనం రోగులకు అందుబాటులోకి రానుంది.

రోగులకు సౌకర్యంగా..

1000 గజాల పీహెచ్‌సీ ప్రాంగణ స్థలంలోని 3వేల 500 ఫీట్ల విస్తీర్ణంలో భవనం నిర్మాణం జరుగుతున్నాయి. ఇందులో సుమారు 20పడకలకు పైగా ఏర్పాటు చేసేలా సామర్థ్యం కలిగి ఉన్న రోగుల హాల్స్2, శాంపిల్స్ సేకరణ గది, ల్యాబ్ గది, ఫార్మసిస్టు గది, ఇద్దరు డాక్టర్స్ గదులు, రోగులకు వెయిటింగ్ హాల్, మీటింగ్ హాల్ తదితర వాటిని ఆధునిక వసతులతో నిర్మింపజేశారు. ప్రస్తుతం ఫ్లోరింగ్‌లోని గ్రానైట్, టైల్స్ వర్క్‌స పూర్తి కావస్తుండగా విద్యుత్, ప్లంబింగ్ పనులు జరగాల్సి ఉంది.

పనులు పూర్తయ్యాయి



పీహెచ్‌సీ భవన నిర్మాణా పనులు పూర్తి కాగా టైల్స్, ఫ్లోరింగ్ గ్రానైట్ పనులు జరుగుతున్నాయి. నిర్మాణానికి మంజూరైన 1.56కోట్లతో చేపట్టాల్సిన పనులు అన్ని పూర్తి చేస్తున్నాం. విద్యుత్, ప్లంబింగ్ పనులకు ఇంకా నిధులు అదనంగా అవసరంకానున్నాయి.

– పీఆర్ ఏఈ, నర్సింహారెడ్డి

పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కవిత.

మోత్కూరు : అమృత్ 2.0 పథకంలో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ పోతాయిగడ్డ మీదుగా ఇందిరానగర్ కాలనీ వరకు 4.5కి.మీ. పైపు లైన్ నిర్మాణం పనులకు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ప్రారంభించారు. హైస్కూల్ నుంచి స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు వరకు 1.5 కి.మీ. 300 ఎం.ఎం.డి.ఎల్ పైపు నిర్మాణం పనులను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పబ్లిక్ హెల్త్ ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలి

మోత్కూరు : పశువులకు సీజనల్‌గా రోగాలు రాకుండా ముందస్తుగా ఇంజక్షన్లు వేయించాలని రైతులకు మోత్కూరు పశు వైద్య అధికారి వల్లాల సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలికంగా గర్భం దాల్చిన పశువులను గుర్తించి తగిన చికిత్స చేశారు. కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ నాగరాజు, గోపాల మిత్ర సూపర్ వైజర్ మర్రి మహేష్, సిబ్బంది అనిల్, గోపాల మిత్రలు సత్యనారాయణ, దొండ శ్రీనివాస్, మెండి సతీష్, మల్లేష్ పాల్గొన్నారు.



అనాజిపురంలో చికిత్స చేస్తున్న వైద్యుడు

మహిళలపై దాడులను అరికట్టాలి



యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న జంగమ్మ

యాదగిరిగుట్ట: మహిళలపై దాడులను అరికట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం భారత జాతీయ మహిళా సమాఖ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాలు అవలంబిస్తూ అరకొర సంక్షేమ పథకాలను మహిళలకు ప్రవేశపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా, ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో సమాన హక్కులను కల్పించడం లేదన్నారు. అసమానతలను, రుగ్మతలను ఛేదిండానికి బలమైన మహిళా సమైక్య ఉద్యమాన్ని నిర్మించి మహిళల హక్కుల్ని సాధించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మూనుకుంట్ల నర్సమ్మ, రాగుల విజయలక్ష్మి, ఆరె పుష్ప, పద్మ, నంద లక్ష్మి, నాగమ్మ, అంజమ్మ తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1994–95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఆనందోత్సాహాల నడుమ జరిగింది. స్థానిక పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నిర్వహణ కమిటీ అధ్యక్షులు బుంగపట్ల యాకయ్య, కార్యదర్శి చేపూరి హైమావతి, సభ్యులు నిలిగొండ కృష్ణ, గుండు ఆంజనేయులు, జంగ రామలింగం, కాటం శ్రీను, మరాటి నర్సింహ్మ, నిలిగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

రామన్నపేట : విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్ ఖానం తెలిపారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సోమవారం దేశ మొదటి విద్యాశాఖమంత్రి మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు అధ్యాపకులు చిన్నబాబు పాల్గొన్నారు.



రామన్నపేట : నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

బీబీనగర్: మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక డిగ్రీ మహిళా కళాశాలలో భారత ప్రథమ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం జయంతిని సోమవారం నిర్వహించారు. అయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు, ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిరూప, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, డాక్టర్ అరుణ, రమాదేవి, శ్రీలత, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబుల్ కలాం జయంతి

భువనగిరిటౌన్ : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పురలో ఖదీమ్ జామియా ఇస్లామియా అరేబియా స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాన చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరీ, గఫార్ చౌదరీ, ఇక్బాల్ అహ్మద్,సుజావుద్దీన్, సాధక్ అలీ హస్నుద్దీన్ తదితరులు పాల్గున్నారు.అలాగే కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ రూరల్: భారత తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్ర నేటి యువతరానికి ఆదర్శమని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.బాలకృష్ణ అన్నారు. చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బి.వెంకటేశ్వర్లు,మస్తాన్ అలీ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.సురేశ్‌రెడ్డి , ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ఆఫీసర్ వి. జ్యోతి, అధ్యాపకులు తులసీ,పాల్గొన్నారు.

మోత్కూరు : విద్యా వ్యవస్థ పటిష్టకు కృషి చేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభాజస్టిస్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నర్సింహారెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిఫ్టు పథకం డబ్బులు చెల్లించాలని ధర్నా

ఆలేరురూరల్ : చేనేత కార్మికులకు, కళాకారులకు త్రిఫ్టు పథకం ద్వారా ప్రభుత్వం అందించిన డబ్బులను అందజేయాలని చేనేత కార్మిక, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు పాసికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో గుట్ట రాజు, మెరుగు శ్రీధర్, రచ్చ హనుమంతు, గుజ్జ పాండరి, సిద్దులు, చింతకింది గిరిప్రసాద్, రమేష్, అశోక్, అమృతం, ఆంజనేయులు, వేణుగోపాల్, యాదగిరి, వెంకటేష్, కృష్ణమూర్తి, మనోహర్, రవి తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయొద్దు

రామన్నపేట : అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను విరమించు కోవాలని రాష్ట్ర స్థాయి చేనేత నాయకులు పున్న జగన్మోహన్, రాపోలు నర్సింహ, చేనేతసంఘాల అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పం రామేశ్వరం డిమాండ్ చేశారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను నిరసిస్తూ సోమవారం సిరిపురంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిరాహా రదీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జెల్ల శ్రీనివాస్, రాపోలు రమేష్, పున్న వెంకటేశం మిర్యాల భాస్కర్, రాపోలు సత్యనారాయణ, కొంగరి సత్యనారాయణ, అప్పం సత్యనారాయణ, అయిటిపాముల రంగయ్య, గంజి రామక్రిష్ణలు నిరాహారదీక్షలో కూర్చున్నారు. పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, రెహాన్ పాల్గొన్నారు.

మహేశ్వర్‌కు ప్రతిభా పురస్కారం

భూదాన్‌పోచంపల్లి: భూదాన్‌పోచంపల్లి మండలం గౌస్‌కొండ గ్రామానికి చెందిన కవి, స్థానిక మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ పాండాల మహేశ్వర్ తెలుగు సాహిత్య కళాపీఠం విశిష్ట ప్రతిభా పురస్కారం -2024 అందుకున్నారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య కళాపీఠం 14వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో సాహితీరంగంలో విశేష కృషి చేస్తున్న కవులను గుర్తించి పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగానే డాక్టర్ పాండాల మహేశ్వర్‌కు ప్రముఖ తెలుగు కవి ఓలేటి పార్వతీశం, తెలుగు సాహిత్య కళాపీఠం అధ్యక్షుడు సహస్రపద్య కంఠీరవ బిరుదాంకితుడు చిక్క రామదాసు, కుర్మిళ్ల నర్సింహగౌడ్ మెమొంటో, ప్రశంసాపత్రం అందజేసి, ఘనంగా సత్కరించారు. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండాల మహేశ్వర్ మాట్లాడుతూ.. తనకు పురస్కారం రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బతుకమ్మ రాజశేఖర్, ఈటెల సమ్మన్న, పట్టాల అశోక్, బద్దం నర్సింహగౌడ్, శ్రీమల్లిక్ పాల్గొన్నారు.

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

- నకిరేకల్ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మండలంలోని ఎన్నారం గ్రామంలో రూ 40లక్షలతో పునః నిర్మించనున్న శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ పనులకు సోమవారం స్థానికులతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజల్లో భక్తిభావం పెరుగడం వల్ల చెడు ఆలోచనలు, అలవాట్లకు దూరంగా ఉంటారని, సత్ప్రవర్తనతో మెలుగుతారని తెలిపారు. దేవాలయ పునఃనిర్మాణ పనులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మాజీఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ విజయ్‌కుమార్, మాజీసర్పంచ్ వెలగపూడి లక్ష్మీకాంతరావు, ఆలయచైర్మన్ ఏనుగు దామోదర్‌రెడ్డి సభ్యులు లొడంగి సురేష్, సింగారపు నర్సింహ, బండమీది స్వప్నా సుధాకర్ జ్యోతీవిద్యాసంస్థల చైర్మెన్ నల్ల శరణ్యాభాస్కర్ రెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, జెల్ల వెంకటేశం, కొండూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నారంలో దేవాలయ పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న రామచంద్రయ్య

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య కోరారు. మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షతన సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందాలంటే ప్రతి బూతులో తప్పని సరిగా సభ్యత్వాలు పూర్తి చేయించాలని కోరారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి, మోత్కూరు మున్సిపల్ ఇన్‌ఛార్జి దీన్‌దయాళ్, నియోజకవర్గ కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, జిల్లా నాయకులు కొణతం నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, మేడబోయిన యాదగిరి, పట్టణ నాయకులు చేకూరు మల్లేశం, చాడ మంజుల, వనం రేణుక, అంజయ్య, సజ్జనం మనోహర్, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, సతీష్, టంగుటూరి వెంకన్న, ఎడ్ల రాము, అన్నెపు సత్యనారాయణ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

అడ్డగూడూరు : బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మేడబోయిన యాదగిరి, నవీన్ కుమార్, లింగాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

చౌటుప్పల్ రూరల్: మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో సమగ్ర కుటుంబ సర్వే సోమవారం కొనసాగింది.మండల వ్యాప్తంగా 103మంది ఎన్యుమరేటర్లు,10మంది సూపర్‌వైజర్లు సర్వే చేశారు.మండలంలోని ఆయా గ్రామాల్లో 14300 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. సోమవారం 692 కుటుంబాల సర్వే చేసినట్లు ఎంపీడీఓ యాకుబ్ నాయక్ తెలిపారు.

సర్వే సమగ్రంగా నిర్వహించాలి

ఆత్మకూరు(ఎం): సమగ్ర ఇంటింటి సర్వే సమగ్రంగా నిర్వహించాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని సింగారంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించిన పలు సూచనలు చేశారు. ఇంటింటి సర్వేను పారదర్శకంగా తప్పులు లేకుండా చేపట్టాలని చెప్పారు. ఆయన వెంట సూపరిండెంట్ లోకేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

భువనగిరి రూరల్ : ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమగ్ర సర్వే నిర్వహించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చందుపట్ల, పెంచికల్ గ్రామాల్లో నిర్వహిస్తున్న కులగణన సర్వేలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

మోటకొండూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈఓ ఎన్ శోభారాణి అన్నారు. సోమవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో నిర్వహించిన సర్వేను సమీక్షించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ చంద్రశేఖర్, నందాల సాయి తదితరులు ఉన్నారు.



సింగారంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పకడ్బందీగా నిర్వహించాలి

అడ్డగూడూరు : సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమారేటర్‌లు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. అడ్డగూడూరు మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణ, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రామనర్సయ్య

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని పుల్లాయిగూడెం, కూరెళ్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా మార్కెటింగ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రామనర్సయ్య సోమవారం పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ వి. రవికుమార్, ఆర్ఐ మల్లికార్జునరావు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణ కోరారు. సర్వేల్ గ్రామంలో సోమవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఓ పావని, ఏపీఎం యాదయ్య,సక్కుబాయి తదితరులున్నారు.

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పోచంపల్లి, భీమనపల్లి, ధర్మారెడ్డిపల్లి, కనుముకుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్ఐ వెంకట్‌రెడ్డితో కలిసి సందర్శించారు. అనంతరం మెహర్‌నగర్‌లో గల రైస్ మిల్లును సందర్శించి, ధాన్యం అన్‌లోడ్ చేసుకోవడంలో జాప్యం జరుగకుండా చూడాలని అన్నారు.

గ్రామ కంఠం భూమిని కాపాడాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామంలో కలాన్ సర్వే నెం.1లోని గ్రామ కంఠం భూమి భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం మోత్కూరు తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె.అంజయ్యతో పాటు మరి కొంత మంది గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఆ జాగా మాదేనని సూరం విద్యాసాగర్‌రెడ్డితో పాటు అతని సోదరులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా మధుకృష్ణ

వలిగొండ : డీవైఎఫ్ఐ జిల్లా నూతన అధ్యక్షుడిగా పల్లె మధు కృష్ణ ఎన్నికయ్యారు. వలిగొండలో నిర్వహించిన ద్వితీయ జిల్లా మహాసభలో ఆయనను, కార్యదర్శిగా గద్దం వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎండి సలీం, భువనగిరి గణేష్, ఉప్పలపల్లి బాలకృష్ణ, ఎండి ఖయ్యూం, జిల్లా సహాయ కార్యదర్శులుగా కవిడే సురేష్, దయ్యాల మల్లేష్, గడ్డేటి సుర్జిత్, మెట్టు శ్రవణ్, 21 మంది జిల్లా కమిటీ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

భువనగిరి టౌన్ : ఇంటర్ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డి పాపిరెడ్డి , పీడీ డాక్టర్ ప్రసాద్‌సోమవారం తెలిపారు. 800 మీటర్ల పరుగు పందెంలో ఎన్ నవీన్, కరాటేలో ఏ ఎల్ నరసింహ, వాలీబాల్ బాలికల విభాగంలో శివాని, బి దుర్గాభవాని, బాలుర విభాగంలో మధు, జమాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు.

కంప్యూటర్ బహూకరణ

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు కంప్యూటర్ బహూకరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, ఉపాధ్యక్షుడు కూళ్ల నర్సింహులు, తుంగ కుమార్, చిక్క శ్రవణ్, గాజుల వెంకటేష్, ప్రకాష్‌రెడ్డి, మురళి, రమేష్, ఆంజనేయులు, ఉప్పలయ్య, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

చౌటుప్పల్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణ కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల నిధులు ఖర్చు చేస్తామంటున్న ప్రభుత్వానికి పేద పిల్లలు కన్పించడంలేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం, హరికృష్ణ, వీరేందర్, మహాదేవ్, నిఖిల్, భాస్కర్, ఉదయ్, పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో మంగళవారం నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు బచ్చనగోని గాలయ్య తెలిపారు. పట్టణ కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పల్లె శేఖర్‌రెడ్డి, గోరటి రాములు, ఎండి.ఇమ్రాన్, పిల్ల శంకర్, టంగుటూరి రాములు, శంకరయ్య, వెంకటేష్, రెహమాన్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ : మండలంలోని సంగెంలోని భీమ లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ. రెండు కోట్లు విడుదల చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు సోమవారం పలువురు మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బద్దం సంజీవరెడ్డి పద్ధతి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తనిఖీ

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఎస్‌వీ వైన్స్‌ను సోమవారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో సరుకు లేకపోవడాన్ని గుర్తించారు. దుకాణాల యజమానులు నిబంధనలను పాటించడంలో ముందుండాలని తెలిపారు. ఆయన వెంట ఎక్సైజ్ సీఐ బాలోజీనాయకర్, ఎస్ఐ శంకర్, పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

బొమ్మలరామారం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్ఐ శ్రీశైలం అన్నారు.మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో గల శ్రీ సాయిధామం ఉచిత పాఠశాల 31వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మెనేంజింగ్ ట్రస్టీ చంద్రారెడ్డి, హెడ్మాస్టర్ జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

'దివీస్' యాజమాన్యంపై కేసు నమోదు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం ఆరెగూడేనికి చెందిన రైతు గుండెబోయిన బాలకృష్ణ గేదె ఆదివారం దివీస్ పరిశ్రమ వల్ల కలుషితమైన నీరు తాగి మృతిచెందింది. బాధిత రైతు సోమవారం దివీస్ పరిశ్రమ యాజమాన్యంపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

పట్టుబడిన మద్యం ధ్వంసం

చౌటుప్పల్: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లోని బెల్టు షాపులపై చేసిన దాడుల్లో పట్టుబడిన మద్యాన్ని సోమవారం ఎక్సైజ్ పోలీసుల సమక్షంలో సివిల్ పోలీసులు ధ్వంసం చేశారు. రూ.1.50లక్షల విలువైన 35 కేసుల మద్యాన్ని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ శివారులోని గోల్డెన్ ఫారెస్ట్ స్థలంలో ధ్వంసం చేసి అక్కడే గోతిలో పాతిపెట్టారు. కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్, ఎక్సైజ్ సీఐ బాలోజీనాయక్, ఎస్ఐలు యాదగిరి, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.